వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

హైదరాబాద్
శనివారం 8 ఆగస్టు 2026

# విజ్ఞానగిరి శ్రీ కుమారస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి (వాయిస్ టుడే)ఆగస్టు 07: శ్రీకాళహస్తీశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసియున్న శ్రీ కుమారస్వామి సుబ్రహ్మణ్యేశ్వర వారి ఆడికృత్తిక మహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండపైకి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు.

క్యూ లైన్లలో భక్తులతో ముఖాముఖి పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకు వెళ్ళి మాట్లాడారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు క్యూ లైన్లలో నీరు, మజ్జిగ, ప్రసాదాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.దర్శన వేళలు,ఆలయ అధికారులు, మరియు సిబ్బంది,ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేగవంతంగా దర్శనం కల్పించాలని అధికారులను ఆదేశించారు.మెడికల్ సిబ్బందికి సూచనలు భక్తుల సౌకర్యార్థం విజ్ఞానగిరిపై ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎండ తీవ్రత లేదా కొండ ఎక్కడం వల్ల భక్తులు నీరసపడితే తక్షణమే అత్యవసర వైద్యం అందించేలా సిద్ధంగా ఉండాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స మందులు, అంబులెన్స్ సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

**పారిశుద్ధ్య సిబ్బందికి అభినందనలు ఆదేశాలు**

ఆడికృత్తిక వేడుకలకు వేలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య సిబ్బందిని ఆయన అభినందించారు.విజ్ఞానగిరి కొండ మార్గంలోనూ, ఆలయ ప్రాంగణంలోనూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పారిశుద్ధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని చెప్పారు.తాగునీటి వద్ద,క్యూ లైన్ల సమీపంలో శుభ్రత లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, జనసేన భాజపా కూటమి నాయకులు, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెరల్ ఇన్ఫినిటీ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

హుజూర్ నగర్: ఆగస్టు, 07 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్నగర్ పట్టణంలో ఫెరల్ ఇన్ఫినిటీ స్కూల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాల పండుగ విశిష్టతను తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. బోనాల పండుగ యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ డి. ప్రకాష్ , ప్రిన్సిపాల్, జోమి , వైస్ ప్రిన్సిపల్ అజయ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## డ్రగ్స్ పై పోలీసుల ఉక్కుపాదం

మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు 7 (వాయిస్ టుడే) : నవాబు పేట్! మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి, ఆదేశాల మేరకు నవాబు పేట్ మండల కేంద్రంలో డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగానికి అడ్డుకట్ట కి పోలీసులు రుద్రా, అనే స్నిఫర్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పాన్ షాపులు, పూల దుకాణాలు, టీ , బెల్ట్ షాపులు తదితర అనుమానాస్పద ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ నిల్వ, విక్రయం మరియు వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలకు పాలు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.




## చేనేత రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనివ్వాలి

మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు 7, నవాబుపేట :చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం మరింత చేయూతనందించాలని కురిహిని శెట్టి సంఘం,పద్మశాలి సంఘం నాయకులు కోరారు.జాతీయ చేనేత కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో ఇరు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి,మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికిపూలమాల సమర్పించి,తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో చేనేత కార్మికులు,సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని,వారి సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.అనంతరం తహసీల్దార్ సురేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.చేనేత రంగాన్ని కాపాడడంతో పాటు కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నీలకంఠుడు చిన్నయ్య, శివకుమార్,మంత నర్సింలు,శ్రీనివాసులు,పవన్ కుమార్, పండరినాథ్, కామారం లింగం, రామచంద్రయ్య,నీలకంఠం,రాజు,బాలు,కళమ్మతో పాటు మహిళలు, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## దిడిగి గ్రామంలో ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు పి. నరసింహారెడ్డి

ఝరాసంగం (ఆగస్టు 07) వాయిస్ టుడే : జహీరాబాద్ మండలం దిడిగి గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.పి. నరసింహారెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోచమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలతో పాటు సమస్త మానవాళిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరిసి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదాంబ సోమశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి, డిప్యూటీ సర్పంచ్ సురేష్ కుమార్, జి. రాములు, వీరన్న, టేకూరి రవి, నిర్వాహకులు వినోద్, పాండు, భక్కన్న, నర్సింలు, గోపాల్, ఊరడి నరసింహులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

శ్రీకాళహస్తి (వాయిస్ టుడే) ఆగస్టు07:ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో వంద మంది విద్యార్థుల విశేష సేవలు. శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు చెందిన 100 మంది విద్యార్థులు భక్తులకు విశేష సేవలందించారు. ఆగస్టు 6, 7 తేదీల్లో శ్రీ కుమారస్వామి వారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులకు క్యూలైన్లను క్రమబద్ధీకరించడం, తాగునీరు అందించడం, దర్శన ఏర్పాట్లలో సహకరించడం వంటి సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే వైభవంగా నిర్వహించిన తెప్పోత్సవం సందర్భంగా కూడా భక్తుల రద్దీ నియంత్రణ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ సేవల్లో ఆర్పీబీఎస్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, రాజీవ్‌నగర్, తెలుగుగంగ కాలనీలోని గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత పాఠశాల, బాబుగ్రహారం, భాస్కర్‌పేట పురపాలక ఉన్నత పాఠశాలలకు చెందిన 100 మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్లు పాల్గొన్నారు. జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షణలో స్కౌట్ మాస్టర్లు ఎస్.కె. అజారుద్దీన్, మణికంఠ, విద్యాసాగర్, మహేంద్రతో పాటు గైడ్ కెప్టెన్లు సరిత, పద్మావతి సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అంకితభావంతో సేవలందించిన స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులను ఆలయ అధికారులు, భక్తులు అభినందించారు. సేవా స్ఫూర్తితో విద్యార్థులు నిర్వహించిన విధులు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఎంతో దోహదపడ్డాయని ప్రశంసించారు.



## రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డా. ఏ. చంద్రశేఖర్

ఝరాసంగం ఆగస్టు 08 (వాయిస్ టుడే) : మొగుడంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న డా. చంద్రశేఖర్, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పవన్ రాథోడ్, హుగ్గెల్లి రాములు, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేశ్ గౌడ్, మొగుడంపల్లి మాజీ మండల అధ్యక్షులు మక్సూద్ అహ్మద్, సర్పంచులు రాజు, ప్రేమ్ రాథోడ్, సుభాష్ జాదవ్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఖాజా, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పురస్కార గ్రహీతకు సన్మానం

రాయికల్ (వాయిస్ టుడే,): రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తెలుగు పండితులు, రచయిత, చెరుకు మహేశ్వర శర్మ ఇటీవల జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఆంధ్రభవన్ లో కేంద్ర ఉక్కు గనులు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పార్లమెంటు సభ్యులు బీద మస్తాన్ రావు,కె లక్ష్మణ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరుల చేతులమీదుగా 'జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభ పురస్కారం'బి అందుకున్నారు .అవార్డు అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను శుక్రవారం రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేని మురళి సభ్యులు మచ్చ శేఖర్, ఆదిరెడ్డి, సుదర్శన్ రెడ్డి,కట్ల నర్సయ్య పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ ఎ.పద్మ, యం.డి.రాజమహ్మద్, బి.శాంతయ్య సి.ఆర్పి కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టైక్వాండో, కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో పాల్వంచ విద్యార్థుల ప్రతిభ

### బంగారు పతక విజేతలను అభినందించిన పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్

పాల్వంచ, ఆగస్టు7 వాయిస్ టుడే : హైదరాబాద్‌లో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ టైక్వాండో, కుంగ్‌ఫూ, కరాటే టోర్నమెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన పాల్వంచకు చెందిన మేరీ టైక్వాండో అసోసియేషన్ విద్యార్థులను పాల్వంచ డీఎస్పీ లిలిసతీష్ కుమార్‌లిలి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ జిల్లాకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ టోర్నమెంట్‌లో లిలిఎం. మిధున్ రాజ్, బి. అక్షయ్, డి. రామ్ వికాస్, డి. లక్ష్మీ ప్రణతి, ఏ. ధనుష్ రెడ్డిలిలి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సతీష్ కుమార్ విజేతలకు మెడల్స్ అందజేసి ప్రత్యేకంగా సత్కరించారు. విద్యార్థుల విజయాల వెనుక కోచ్‌లు లిలిజె. మరియమ్మలిలి, లిలిజె. రాములిలి కృషి ఎంతో కీలకమని పలువురు కొనియాడారు. క్రీడాకారులను మరింత ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు నిరంతరం శిక్షణ అందిస్తున్న కోచ్‌ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేరీ టైక్వాండో అసోసియేషన్ కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**